RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440


తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి97 పేజీలు 04 ఆదివారం21సెప్టెంబర్2025



# ఖబడ్దార్

## జాగ్రత్తగా ఉండండి

మన సాక్షి గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి చంద్రబాబు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పల్నాడు వైసీపీ నేతలను ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండాలంటూ చంద్రబాబు హెచ్చరించారు. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు.ప్రజలపై వైసీపీ నేతలు దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చ రించారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడదామని పిలుపునిచ్చారు. చెత్త పన్ను తొలగించడం తోపాటు చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తామని తెలిపారు. పల్నాడులో రౌడీయిజాన్ని అణచివేస్తానని చెప్పుకొచ్చారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా తొలగిస్తానని తెలిపారు.





## తొక్కుకుంటూ వెళ్లాల్సిందే..

మన సాక్షి గొంతుక డెస్క్ నేను కాంగ్రెస్ లోకి వెళ్తున్నాను అనే వార్తలు అవాస్తవం. బహుశా సీఎం రేవంత్ కాంగ్రెస్ నుండి బయటకు వెళు _న్నారు కావచ్చు. అందుకే ఆయన భయపడుతున్నారు కావచ్చు. నన్ను కాంగ్రెస్ పెద్దలు ఎవరూ కలవలేదు. కాంగ్రెస్ లోకి వెళ్లే ఆలోచన కూడా నాకు లేదు. అలాగే తండ్రిపార్టీ నుండి సస్పెండ్ అయిన ఏకైక కూతుర్ని నేనే..పార్టీ గురించి ఆలోచన చేస్తున్నాను. నాన్న కూడా పార్టీ పెట్టే ముందు ఎంతోమంది మేధావుల సూచనలు తీసుకున్నారు. నేను కూడా అలాంటి సూచనలే తీసుకుంటున్నాను. అలాగే రాజకీయాల్లో కొత్త పార్టీ పెట్టాలంటే ఎవరు స్పేస్ ఇవ్వరు తొక్కుకుంటూ వెళ్లాల్సిందే అంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది కవిత..




## పలు పార్టీల గుర్తింపు రద్దుకు నోటీసులు

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలోని పలు చిన్న పార్టీలకు గుర్తింపు రద్దు హెచ్చరిక నోటీసులను ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. బహుజన రాష్ట్రమ్ సమితి, ఇండియన్ రక్షక నాయకుడు, జై మహా భారత్ పార్టీ, జై స్వరాజ్ పార్టీ, మజ్లిస్ మార్కజ్-ఏ-సియాసీ, నవ ప్రజారాజ్యం పార్టీ, జై స్వరాజ్ పార్టీ, న్యూ ఇండియా పార్టీ, శ్రమజీవి పార్టీ, తెలంగాణ ఇంటి పార్టీలకు నోటీసులు ఇచ్చింది.




## సింగరేణి కార్మికులకు దసరా పండుగ కానుక

మన సాక్షి గొంతుక డెస్క్ సింగరేణి ఉద్యోగులకు శుభవార్త.. దసరా పండుగ సందర్భంగా ఉద్యోగులకు రూ.25 వేలు అడ్వాన్స్ చెల్లించాలని యాజమాన్యం నిర్ణయించింది. అలాగే టెంపరరీ కార్మికులకు దసరా అడ్వాన్స్ కింద రూ.12,500 చెల్లిస్తారు.నెల 23న ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో అడ్వాన్స్ డబ్బులు జమ కానున్నాయి.నిర్ణయం వల్ల వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాలకు దసరా ఖర్చుల కోసం ఆర్థికంగా చేయూత లభించనుంది. సాధారణంగా దసరా అడ్వాన్స్ విడుదల అనేది సింగరేణి సంస్థలో ఒక సంప్రదాయంగా వస్తోంది.

## రేవంత్ కు ఢిల్లీ వెళ్లి రావడమే సరిపోతుంది



మన సాక్షి గొంతుక డెస్క్ రేవంత్ కు ఢిల్లీ వెళ్లి రావడమే సరిపోతుంది అనిరాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచందర్ వ్యాఖ్యానించారు. ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం రాసిన లేఖ ప్రస్తుతం సీబీఐ వద్ద ఉందని గుర్తు చేశారు. దీంతో ఈ అంశం కేంద్ర దర్యాప్తు సంస్థ పరిధిలో ఉందని ఆయన స్పష్టం చేశారు.

## పశువులకు హాస్టల్స్..



మన సాక్షి గొంతుక డెస్క్ తొలిసారిగా మనదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశువులకు హాస్టల్స్ అనేవి అందుబాటులోకి రాబోతున్నాయి. ఈ విషయాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ ప్రకటన చేశారు. పశువులకు హాస్టల్స్ కట్టించాలని.. ఇందుకోసం షెడ్లు నిర్మించాలని.. వాటికోసం గ్రాసం అక్కడికే పంపిస్తామని చంద్రబాబు వెల్లడించారు.. గుంటూరు జిల్లాలోని మాచర్ల లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

# సంక్షేమ పథకాలు కాంగ్రెస్ వారికేనా....




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 20 హైదరాబాద్ ప్రభుత్వ పథకాలన్నీ కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకే అమలు చేస్తూ నిరుపేదలైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం ఆరోపించారు. శనివారం మండలంలోని నాగయ్యపల్లికి చెందినఇందిరమ్మ ఇండ్లు,ఎస్సీ కార్పొరేషన్ రుణాలతో పాటు రాజీవ్ యువ వికాసం మరియు ఇతర సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలు లబ్ధిదారుల ఎంపికలో తమకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకే సంక్షేమ పథకాలు కట్టబెడుతూ అర్హులకు అన్యాయం చేస్తున్నారని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి అర్హులకు న్యాయం చేయాలని ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి వచ్చి ఆందోళనకారులను శాంతింప చేశారు.ఈ సందర్భంగా మాదాసి సురేష్,ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా,గ్రామసభల ద్వారా మాత్రమే జరగాలని,అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అవకతవకలపై సమగ్ర విచారణ జరుపుతామని అర్హులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్,గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, బిజెపి గ్రామ అధ్యక్షుడు పోగుల యాదగిరి,మాజీ సర్పంచ్ మాదాసి సాంబయ్య, నాయకులు గడ్డం స్వామి,మోరే ఐలయ్యలతో పాటు దరఖాస్తుదారులు మాదాసి బిక్షపతి,గిన్నారపు మైబు,మాదాసి కట్టమల్లు,మాదాసి సారయ్య,గిన్నారపు శ్రీలత,మాదాసి సుమలత, మాదాసి సునీత, మాదాసి ప్రేమ,మాదాసి సుకన్య, మాదాసి స్వప్న, మాదాసి సరిత,మాదాసి అనూష తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగులకు పెన్షన్ పెంచాలని కార్యదర్శులకు వినతి పత్రాలు సమర్పించిన నద్దునూరి రఘు

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 20 హైదరాబాద్ ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ పెంచికలపేట కామారం పెద్దాపూర్ అక్కంపేట చౌల్లపల్లి పలు గ్రామాల్లో వికలాంగులకు 6000 మరియు చేయూత పెన్షన్ దారులకు 4000 రూపాయల పెన్షన్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా శనివారం ఆత్మకూరు మండలం పరిధిలోని గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. విహెచ్ పిఎస్ సిపిహెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ విహెచ్పిఎస్ ఆత్మకూరు మండల కన్వీనర్ హర్షం చిరంజీవి ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండలం ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ ఆత్మకూరు మండలం ఉపాధ్యక్షులు హర్షం సుధాకర్ మాదిగ హెచ్పిఎస్ పెద్దాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్ధూజ్ రాజమౌళి అక్కంపేట్ గ్రామ కమిటీ అధ్యక్షులు సిలువేరు రాజయ్య పెద్దాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్కటి అనిల్ మాదిగ చానగొండ రమేశ్ మానగాణీ కుమార స్వామి వనపర్తి రాజు షిండేల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు 35% లాభాల వాటా ని వెంటనే ప్రకటించాలి




మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని// హైదరాబాదులోని సింగరేణి భవన్ ను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ ధర్నా ముట్టడిని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేసీఆర్ తన ప్రభుత్వ హాయంలో సింగరేణి కార్మికులకు అనేక హక్కులు సాధించి ఇచ్చినటువంటి కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కార్మికులకు అన్యాయంఅన్యాయం చేశారని అనేక సమస్యల తో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు కాక కార్మికులందరూ ఆందోళనలో ఉన్నారన్నారు..!2023 24 సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాల్లో 33% ఇవ్వకుండా కేవలం 16% మాత్రమే ఇచ్చి అభివృద్ధి పేరిట 2289 కోట్లు పక్కన పెట్టారని ఇప్పటివరకు వాటి ఖర్చు వివరాలు తెలియజేయలేదు అన్నారు..!ఈ సంవత్సరం కూడా అంతకన్నా ఎక్కువ లాభాలు వచ్చాయని వాటి నుంచి 35% కార్మికులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు..!గతంలో అడగకుండానే అనేక హక్కులు ఇచ్చినటువంటి కేసీఆర్ ప్రభుత్వాన్ని గుర్తు చేసుకుంటున్నారు..!ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు అన్యాయం తలపెట్టే చర్యలకే పాల్పడుతున్నదికార్మికుల ఇవ్వవలసినటువంటి హక్కులను ఇవ్వకుండా ఉన్న హక్కులను సైతం పోగొట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది..!సింగరేణి కార్మికుల ఓట్లు దండుకోనికి అనేక హామీలు ఇచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో అవేమీ అమలు చేయకుండా ఉన్న హక్కుల్ని తీసేసి చర్యలకు పాల్పడుతున్నది దానిలో భాగంగానే 2024-25 సంవత్సరానికి సంబంధించినటువంటి లాభాల వాటను పంచడంలో విపరీతమైన జాప్యాన్ని చేస్తూ మొత్తంగానే లాభాల వాటని ఎగ్గొట్టె కుట్రలో భాగంగా సింగరేణి సంస్థ చాలా నష్టాల్లో ఉందని ఈ సంస్థ రానున్న పది సంవత్సరాలలో మూతపడే ప్రమాదం ఉందని చెబుతూ కార్మికులందరినీ భయాందోళ చెందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతున్నది...!దీన్ని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఎట్టి పరిస్థితిలో చూస్తూ ఊరుకోదని, తప్పకుండా సింగరేణి కార్మిక వర్గాన్ని మొత్తం ఏకం చేసి మొత్తం బొగ్గు ఉత్పత్తిని స్తంభింపచేసి హక్కులను సాధించుకుంటామన్నారు..!కార్యక్రమంలో టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శులు కాపు కృష్ణ . కేతిరెడ్డి సురేందర్ రెడ్డి పర్లపల్లి రవి .కుసన వీరభద్రం ,మంగీలాల్. అన్వేష్ బండి రమేష్, నాగలి సాంబయ్య బడితెల సమ్మయ్య ,గడప రాజయ్య నాగేల్లి వెంకటేశ్వర్లు మేడిపల్లి సంపత్ ,రత్నం అవినాష్ పొగాకు రమేష్ ,పానుగంటి సత్తయ్య, పెట్టం లక్ష్మణ్ ముదుంపల్లి రాజేశం దూట శేషగిరి వాసర్ల జోసెఫ్ ఉప్పులేటి పర్వతాలు, జనగామ మల్లేష్, అప్పరపాషా, పుప్పాల రవీందర్ అంబటి శ్రీనివాస్ అధిక సంఖ్యలో 11 ఏరియాల నుంచి వచ్చిన టీబీజీకేస్ శ్రేణులు పాల్గొన్నారు..!





# వేముల సదానందంకు కవులు కళాకారుల ఐక్యవేదిక ఘన సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ఇటీవల జనగామ ఉత్తమ ఉపాద్యాయుల అవార్డునుఅక్షర సేవా పురస్కారాన్ని స్వీకరించిన ఉపాద్యాయులు,కవి డాక్టర్ వేముల సదానందంను శనివారం జనగామ జ్యోతి నగర్ లో కవులు కళాకారుల ఐక్యవేదిక ఘన సన్మానించింది.ఐక్యవేదిక బాధ్యులు పలువురు మాట్లాడుతూ కళా,సాహితి,విద్యారంగంలో విశేషమైన సేవలు అందిస్తూ ఉత్తమ సేవాసుగుణం కలిగిన సదానందం అభినందనీయులని అన్నారు.సదానందం సేవాతత్పరతను నెల్లుట్ల పౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లుట్ల రవీందర్ రావు గుర్తించి అక్షర సేవా పురస్కారంతో సత్కరించడం హర్షదాయకమన్నారు.ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థ కార్యక్రమాల్లో చక్కని గాత్రంతో అర్థవంతమైన వ్యాఖ్యానం చేయడంలో సదానందం దిట్ట అని కొనియాడారు.ఇలాంటి పురస్కారాలు మరిన్ని సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జి.కృష్ణ,అయిలా సోమనర్సింహచారి,పొట్టబత్తిని భాస్కర్,గడ్డం మనోజ్ కుమార్,చిలుమోజు సాయికిరణ్,రంగరాజు ప్రసాద్,లగిశెట్టి ప్రభాకర్,పెట్లోజు సోమేశ్వరాచారి,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకాంక్షల దీపం.. అన్నెపు ప్రభు ముదిరాజ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

శంషాబాద్, సెప్టెంబర్ 21 (మన సాక్షి గొంతుక)ఈ ఆధునిక కాలంలో స్వార్థపరత్వం పెరిగిపోతున్న వేళ, పేదల పక్షాన నిలిచి, వారి సమస్యలను తనకై పవిత్ర కర్తవ్యంగా భావించి పోరాటం చేస్తున్న వ్యక్తి అన్నెపు ప్రభు ముదిరాజ్. ప్రతి ఆపదలో "నేనే నీతో" అని ముందుకు దూసుకెళ్తూ, పేదల హృదయాల్లో దీపంలా వెలుగుతున్న మహా ప్రజా సేవకుడిగా నిలిచారు.మై టీం ఫ్రెండ్స్ తరపున పలువురు నాయకులు మాట్లాడుతూ నర్రా గిరి మాట్లాడుతూ: "ప్రభు ముదిరాజ్ ఎల్లప్పుడూ పేదల కోసం ముందుగా నిలబడే విధానం మాకు స్ఫూర్తినిస్తోంది.అన్నారు.ఉదయ్ కుమార్












మాట్లాడుతూ"కార్మికుల సమస్యలను జీవన ఎజెండాగా తీసుకొని పోరాడే ఆయన ధైర్యం చూసి మనసు తాకుతుంది. అన్నారు.లింగాల అరుణ్ మాట్లాడుతూ.ప్రజల ఆకలి, బాధలను తీర్చడం, వారి సమస్యల పట్ల ఆయన నిబద్ధత అద్భుతం అన్నారు.నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను రక్షించడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారు.అన్నారు.కావాలి మల్లేష్ మాట్లాడుతూప్రభు చేసిన ప్రతి సేవ పేదల జీవితాల్లో దీపంలావెలుగుతోంది.అన్నారు.పంతెంజ్ ప్రశాంత్,మాట్లాడుతూయువతకు ఆయన మార్గదర్శకత్వం, పోరాట గొలుసు ఆదర్శం అన్నారు.సాయి చందు మాట్లాడుతూ పేదల ఆకాంక్షలను నెరవేర్చడం ఆయన జీవిత ధ్యేయం అన్నారు.కోరే రాజు మాట్లాడుతూ ఆయన సేవలను గుర్తుచేసుకుంటే ప్రతి మనసులో ఆశ వెలుగుతుంది" అన్నారు.మంచర్ల సురేందర్ మాట్లాడుతూ: "స్వీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల కోసం పని చేయడం ఆయన ప్రత్యేకత" అన్నారు.శ్రీనివాస్ చారీ మాట్లాడుతూ: "ప్రభు పోరాట గొలుసు ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతుంది" అన్నారు.శ్రీను నాయక్ మాట్లాడుతూ: "పేదల సమస్యలపై ఆయన ధృడనిబద్ధత ప్రతి ఇంటికి దీపం వెలిగిస్తోంది.అన్నారు.కన్నరాజ్, నవీన్, నరేష్, జితేంద్ర, శైలేందర్ మాట్లాడుతూ: "ప్రభు సేవలతో మన ఆశలు నిండాయి. పేదల దీపాలు మెరవాలని కోరుకుంటున్నాం,అన్నారు.ఈ సందర్భంగా మై టీం ఫ్రెండ్స్ తరఫున ఏఐటీయూసీ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు, సిపిఐ శంషాబాద్ మండల సహాయకార్యదర్శి అన్నెపు ప్రభు ముదిరాజ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల జీవితాల్లో ఆయన సేవలు మరింత విస్తరించాలని, పేదల దీపాలు ఎల్లప్పుడూ వెలుగుతూ ఉండాలని ఆకాంక్షించారు.భవన నిర్మాణ కార్మికులు, పేద వర్గాల సమస్యలపై ఆయన నిరంతర శ్రద్ధ, పోరాట ధైర్యం ప్రతీక్షితమని, సేవా భావం, సమగ్రత, ప్రజల పట్ల కట్టుబాటు ఆయనను ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడిగా నిలబెట్టిందని అందరూ అన్నారు.

















### శంకర్‌పల్లిలో వీధి కుక్కల కొరకు యాంటీ రాబిస్

# వ్యాక్సినేషన్ క్యాంప్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లిలో మున్సిపల్ అధికారులు శనివారం బ్లూ క్రాస్ సొసైటీ వారితో కలిసి మాస్ యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ యోగేష్ మాట్లాడుతూ పట్టణంలో 15 పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ చేయించడం జరిగింది. 24 వీధి కుక్కలను స్టెరైజేషన్ కోసం తరలించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బి ఆనంద్, బ్లూ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి:

మన సాక్షి గొంతుక ప్రతినిధి: శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం పనులు వేగంగా పూర్తయ్యేట్లు చర్యలు తీసుకోవాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ డా. గజారావు భూపాల్ ఐపీఎస్ అన్నారు. శనివారం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం పనులు జరుగుతున్న స్థలాన్ని పరిశీలించారు. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని ప్రస్తుతం సిబ్బంది సరిపోవడం లేదని, పెంచాలని జాయింట్ సిపి దృష్టికి సీఐ శ్రీనివాస్ గౌడ్ తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్క్ చేయరాదని, ఫుట్ పాత్ లపై చిన్న,చిన్న దుకాణాలు ఉండకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. వాటి వల్ల ట్రాఫిక్ బాగా పెరుగుతుందని సూచించారు. ఆయన వెంట మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి సాయి మనోహర్, రాజేంద్రనగర్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీలు ఏ బాలాజీ, చంద్రశేఖర్ రెడ్డి, చేవెళ్ల సీఐ వెంకటేశం, ఎస్సైలు శ్రీశైలం, శంకర్, సిబ్బంది శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.



### భవన నిర్మాణ కార్మికుల నాయకుడు ప్రభు ముదిరాజ్

# జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక శంషాబాద్ :భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ అన్యపు ప్రభు ముదిరాజ్ జన్మదిన వేడుకలు శంషాబాద్‌లోని హొటల్ పార్క్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ "కార్మిక వర్గాల హక్కుల కోసం ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ప్రభు ముదిరాజ్ పేరు నిలిచింది. పేదల సమస్యలను తనవిగా భావించి పోరాడే తత్వం ఆయన ప్రత్యేకత" అన్నారు. ఆయన జీవితం అంతా కార్మికుల కోసం అంకితమై ఉంది" అన్నారు. జిల్లా సమితి సభ్యుడు ఎస్ మల్లేష్, రామావత్ సక్రు నాయక్, శంకర్ తదితరులు మాట్లాడుతూ %-% "ప్రభు ముదిరాజ్ సేవల వలన కార్మిక వర్గాలు ధైర్యంగా ముందుకు సాగుతున్నాయి. పేదల ఆకాంక్షలకు దీపంలా నిలుస్తున్నారు" అని అభిప్రాయపడ్డారు. వేడుకలో పాల్గొన్న నాయకులు ప్రభు ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# నంచర్ల పాఠశాలలో బతుకమ్మ పండుగ ఘనంగా



మన సాక్షి గొంతుక న్యూస్/ మహమ్మదాబాద్, ప్రతినిధి:తెలంగాణ ఆచారాలు, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేంద్ర ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పడుతుంది. విద్యార్థులకు చదువుతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయడం అత్యంత ముఖ్యమైంది" అని పేర్కొన్నారు. కేంద్ర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుకా దేవి కూడా మాట్లాడుతూ, విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు బతుకమ్మ విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో పాఠశాలలో వేడుకలు నిర్వహించామని వివరించారు. విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి, వాటిని ఒకచోట పేర్చి బతుకమ్మ ఆటలతో పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాటలు పాడుతూ, ఆడుతూ విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య పాల్గొన్నారు. అనంతరం సంప్రదాయ ప్రకారం విద్యార్థులు బతుకమ్మలను సమీపంలోని బంతి కుంట నీటిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పిఆర్టీయు టీఎస్ అధ్యక్షుడు బి. బీంరెడ్డి, జిల్లా పరిషత్ మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వాణి, ఉజ్వల, రాజేశ్వరి, అమృతమ్మ, షబానా బేగం, అస్రనాజ్, సిపిఎస్ ఉపాధ్యాయులు శారద, లక్ష్మీ, పుష్పలత, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు వీరేశలింగం అబ్దుల్లా బసయ్య మల్లేష్ అంజయ్య తదితర ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని పండుగను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు.

# సేవా దివస్-2025 సందర్భంగా వ్యాసరచన పోటీలు



మన సాక్షి గొంతుక న్యూస్/ మహమ్మదాబాద్, సెప్టెంబర్ 20, ప్రతినిధి: కేఎస్ఆర్ ట్రస్ట్ సహకారంతో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల నాయకులు నిర్వహించిన సేవా దివస్-2025 కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు శనివారం విజయవంతంగా జరిగాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీ మరియు బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహితమైన ఈ పోటీల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాలు, దేశ భద్రత, అభివృద్ధిపై లోతైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కృషితో ఉన్నత లక్ష్యాలను సాధించి తమ గ్రామానికి, గురువులకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు ఈ సందర్భంగా, విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కేఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా బహుమతులు, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ముస నరసింహ, ప్రధాన కార్యదర్శి నవీన్, బీజేవైఎం అధ్యక్షుడు హరిప్రసాద్, విశ్వహిందూ పరిషత్ నాయకులు కోమిరే దస్తయ్య, శివకుమార్, మధు, ఆంజనేయులు, వినయ్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పటాన్ చెరువు టోల్ గేట్ వద్ద భారీగా గంజాయి పట్టివేత...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 20 హైదరాబాద్ సివిల్ పోలీసులు ఎస్ ఓ టి పోలీసులు సంయుక్తంగా ఎన్నో దాడులు నిర్వహించి ఈ మధ్యలో వందలాది కిలోల గంజాయి పట్టుకుంటున్న విషయం మరువక ముందే గంజాయి అక్రమ రవాణాలో స్మగ్లర్లు ఎంత తెలివి మీరినప్పటికీ పగడ్బందీ చర్యలతో శనివారం రోజున ఒడిశా నుంచి 170 కేజీల ఎండు గంజాయిని రవాణా చేస్తున్న ఇద్దరు దుండగులను పటాన్ చెరువు ఇక్రిశాట్ టోల్ గేట్ వద్ద మాదాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులకు దొరకద్దని 80 ప్యాకెట్లలో గంజాయి నింపి హొండా సిటీ కారులో దాచినట్లు గుర్తించారు గంజాయితో పాటు ఎంహెచ్ 02 బిపి 4385 నంబర్ గల హొండా సిటీ కారును సీజ్ చేసి ఇద్దర్ని అరెస్టు చేసినట్లు మాదాపూర్ ఎస్ఓటి పోలీస్ అధికారులు తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



మన సాక్షి గొంతుక న్యూస్/సెప్టెంబర్ 20,గండీడ్, ప్రతినిధి:మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణం పూలతో అలరారగా విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మను నింపి సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ విద్యార్థులు కోలాటాలు ఆడి, సాంస్కృతిక విన్యాసాలతో వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బొడ్డెమ్మ, ఆటలు, వినోద కార్యక్రమాలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల వాతావరణాన్ని పండుగలా మార్చారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మను సమీప చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బి. మల్లేష్, కె. వెంకటయ్య, కె. సికిందర్, తుకారాం పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.




### మహేశ్వరం మండలంలో వృద్ధులువితంతువులు

# వికలాంగుల నిరసన

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ముందు ఈరోజు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు,వితంతువులు,వికలాంగులు నిరసన తెలిపారు. గ్రామ సెక్రటరీలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి రావుగల బాబు మాదిగ,ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ:-కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం వికలాంగులకు రూ.6,000,ఇతర ఆసరా పెన్షన్లు రూ.4,000,తీవ్ర వికలాంగులకు రూ.15,000 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించడంతో పాటు కొత్త దరఖాస్తుదారులందరికీ దరఖాస్తు తేదీ నుండి పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో వృద్ధులు,వితంతువులు,వికలాంగుల శక్తి ఏంటో త్వరలోనే చూపిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమం కల్వకోల్,గట్టుపల్లి,నాగారం,దుబ్బచర్ల,ఆకన్‌పల్లి,మంచన్పల్లి,నాగిరెడ్డిపల్లి,సుభాన్‌పూర్,పెండ్యాల,రావిరాల,గంగారం,తుమ్మలూరు తదితర గ్రామాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ,ఎంఎస్పీ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ,మాజీ మండల అధ్యక్షుడు జంగన్న మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి అర్జున్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్ మాదిగ,గూడెం రాములు మాదిగ,ఆశపల్లి శంకరయ్య మాదిగ,కొండని మహేందర్ మాదిగ తదితరులు. భారీ ఎత్తున వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.



## బిజెపి కడారి బాబు కన్నుమూత

# నివాళులర్పించిన శ్రీరాములు యాదవ్

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల తుమ్మలూరు గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ సోదరుడు శ్రీ కడారి బాబు స్వర్గస్తులయ్యారు.విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన బాబు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షుడు యాదిష్,రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు



# ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా మధిర జర్నలిస్టులు పనిచేస్తున్నారని మదర్ థెరిస్సా సేవాసదనం వ్యవస్థాపకులు నల్లపు స్వర్ణలత అన్నారు.మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పాగి బాలస్వామి కోశాధికారిగా పల్లపోతు ప్రసాదరావు ప్రచార కార్యదర్శిగా ఎన్నికైన వేముల నవీన్,కటికల శ్యామ్ కార్యవర్గ సభ్యులు కందుకూరు నరేష్,గద్దల కళ్యాణ్,యామాల రాజు,మండా రామకృష్ణలు ఎన్నికైన సందర్భంగా వారిని శనివారం స్థానిక మదర్ థెరిస్సా సేవాసదనంలో నల్లపు స్వర్ణలత ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సేవా సదనం ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్తున్న మధిర జర్నలిస్టులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



## నరేంద్ర మోదీ 75వ జన్మదిన సందర్భంగా..

# సేవ పక్వాడ్ కార్యక్రమం

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమాన్ని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో సంగం బ్లడ్ బ్యాంక్ సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్,మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ప్రధాన అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.శ్రీరాములు మాట్లాడుతూ,సేవా భావనతో రక్తదానం చేయడం ఒక గొప్ప పని అని,మోదీ జన్మదినాన్ని సామాజిక సేవలతో జరుపుకోవడం ప్రతి కార్యకర్తకు గర్వకారణమని తెలిపారు.రక్తదాన ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని,యువత ఈ తరహా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు,కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు, బిజెపి నాయకులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో అంబరాన్ని అంటిన దసరా సంబరాలు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం ఆత్మకూరు రోడ్లో గల శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ ప్రాంగణంలో బతుకమ్మ పండుగను అంబరాన్ని అంటిన రీతిలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో బతుకమ్మలు తయారుచేసి వాటిని స్కూల్కు తీసుకొచ్చారు.అందరూ కలిసి బతుకమ్మ చుట్టూ ఆడి, సామూహికంగా పాటలు పాడారు. అనంతరం పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు,అందరి హృదయాలను హత్తుకోవడంతో పాటుగా,పండుగ ఆనందాన్ని తీరని మధురానుభూతిగా మిగిల్చాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మరియు సెక్రటరీ ప్రిన్సిపాల్ శ్రీ బి అంజన్ బాబు మాట్లాడుతూ,ఇలాంటి పండుగలు జరుపుకోవడం వల్ల మన సంస్కృతి,సంప్రదాయాలను పరిరక్షించడంలో భావి తరాల వారికి ఉపయుక్తంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చందు, ఇన్చార్జి ప్రిన్సిపల్ డి.శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

## అందజేసిన యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 20 మెదక్ జిల్లా చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన కొండి లక్ష్మీ, మరణించిన, విషయం తెలుసుకొని, కొండి అంజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయంగా దశదిశ కర్మకు లిదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు,శ్రీనివాస్ రెడ్డి, ఆదేశాల మేరకు 50 కేజీల బియ్యం అందజేసిన, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సంద్రగు శ్రీకాంత్, ఈ కార్యక్రమంలో, ఇమ్రాన్, చందు, సాయికుమార్, యాట చంద్రం, రాజు,కొండి చిన్న స్వామి, కొండి మహేష్, సిహెచ్ ప్రశాంత్, కర్రే స్వామి, ఏం ఎల్లం, మహేందర్, విష్ణు, రాములు, దుర్గయ్య, నర్సింలు, యాదయ్య, మల్లయ్య, పాల్గొన్నారు,



## సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల

# పోరుబాట

మన సాక్షి గొంతుక న్యూస్/ సెప్టెంబర్ 20, మహమ్మదాబాద్, ప్రతినిధి:మహబూబ్నగర్: తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల పోరుబాట కార్యక్రమం శనివారం ఉదయం 11 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా శివాని కన్వెన్షన్ హాల్లో జరగనుంది. ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్,టిజిఈజెఎసి చైర్మన్ రాజీవ్ రెడ్డి, సెక్రటరీ జనరల్ విజయ్ కుమార్, ఉమ్మడి జిల్లాలైన నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నారాయణపేట జిల్లాల సీపీఎస్ యూనియన్ బాధ్యులు హాజరవుతారని జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వై. చంద్రకాంత్, ఐటీ సెల్ ఇంచార్జ్ గడ్డం వెంకటేష్ తెలిపారు.2004 సెప్టెంబర్ 1 లేదా ఆ తర్వాత నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ సీపీఎస్ కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంలోకి వస్తారని, ఈ సభను విజయవంతం చేయాలని వారు పత్రికా ప్రకటన ద్వారా కోరారు. జిల్లాలో సీపీఎస్ విధానంలో రిటైర్మెంట్ ఉద్యోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, జిల్లా బాధ్యులు రాఘవేందర్ రావు, సత్యనారాయణ, వినయ్ కుమార్, మురళి, మహబూబ్నగర్ మండల అధ్యక్షులు బాల్ రాజ్, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు విజయ్, గండీడ్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య తదితరులు పాల్గొంటారు.



# విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు గ్లాసుల పంపిణీ

చేగుంట, మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 20 చేగుంట మండలంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల వల్లభాపూర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ఉపయోగపడే స్టీలు ప్లేట్లను, గ్లాసులను పంపిణీ చేశారు. శనివారం గ్రామానికి చెందిన మాజీ 2వ వార్డ్ మెంబర్ నూకల యశోద మహేష్ కుమార్ యాదవ్ దంపతులు తమవంతు సామాజిక బాధ్యతగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణ హితమైన స్టీలు పాత్రలను ప్రోత్సహించడం విద్యార్థి దశ నుండి పిల్లలకు అలవాటు కావాలనే ఉద్దేశంతో పంపిణీ చేశామని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ సువర్ణ, ఏఏపీసీ చైర్మన్ యాదమ్మ, సభ్యులు, అంగన్వాడి టీచర్ శోభ, అంగన్వాడి సూపర్వైజర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రిపోర్టర్ మల్లికార్జున్ కు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పరామర్శ

షాద్నగర్ టౌన్, సెప్టెంబర్ 20(మన సాక్షి గొంతుక)సీఎంయాటీవీ రిపోర్టర్ మల్లికార్జున్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి శనివారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ ధైర్యంగా ఉండాలని ప్రోత్సహించిన ఎమ్మెల్సీ, ప్రయాణాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశించారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్లు మాధురి నందకిషోర్, ఈశ్వర్ రాజు, జూపల్లి కౌశల్య శంకర్, పిల్లి శారద శేఖర్, బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్, బిక్షపతి, పల్లె రఘునాథ్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శేరి శ్రీనివాస్ రెడ్డి, జయంత్ రెడ్డి తదితరులు కూడా పరామర్శించారు

## ఏనుగు జంగారెడ్డి కి గ్లోబల్ శాంతి అవార్డు




(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండల కేంద్రానికి చెందిన ఏనుగు జంగారెడ్డికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డికి గ్లోబల్ శాంతి అవార్డు 2025 ఎంపిక. గత 25 సంవత్సరాలుగా నిరంతరం సమాజసేవ, బలహీన వర్గాల అభివృద్ధి కి సేవలందిస్తూ, ప్రస్తుతం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏనుగు జంగారెడ్డికి రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే గ్లోబల్ పీస్ అవార్డు అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఢిల్లీ శివకుమార్ ముదిరాజ్ వేడుక పత్రికా ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని దెబ్బడగూడ గ్రామం కి చెందిన ఏనుగు జంగారెడ్డి గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీగా, జడ్పిటిసిగా ఎన్నో గ్రామీణ అభివృద్ధి, యువకుల సంక్షేమం, మహిళాభివృద్ధి కొరకై నిరంతరం పాటుపడుతూ ఎన్నో అవార్డులు అందుకున్నారు. నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు,శాంతి,సామర మతసామరస్యం, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ,ఉచిత ఆరోగ్య శిబిరాలు,లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి అన్ని వర్గాల ప్రజల నుండి ఎన్నో ప్రశంసలు అందుకున్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో రూ.12 కోట్ల గంజాయి స్వాధీనం



శంషాబాద్, మన సాక్షి గొంతుక :శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు భారీగా విదేశీ గంజాయిని పట్టుకున్నారు. దాని విలువ సుమారు రూ.12 కోట్లుగా ఉంటుందని అంచనా. దుబాయ్ నుంచి వచ్చిన భారతీయ మహిళ దీనిని రవాణా చేస్తూ పట్టుబడింది.ఇంటలిజెన్స్ ఆధారంగా డీఆర్ఐ హైదరాబాద్ జోన్ అధికారులు ఆ మహిళను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆమె లగేజ్ బ్యాగ్ తనిఖీ చేయగా సుమారు 6 కేజీల హైడ్రోపోనిక్ గంజాయి బయటపడింది. అనంతరం ఆమె మరో లగేజ్ తప్పిపోయిందని ఫిర్యాదు చేయగా అది ఈ రోజు హైదరాబాద్‌కు చేరింది. అందులోనూ మరో 6 కేజీల గంజాయి స్వాధీనం అయింది.మొత్తం 12 కేజీల హైడ్రోపోనిక్ గంజాయి విలువ రూ.12 కోట్ల వరకు ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై ఆ ప్రయాణికురాలిని అదుపులోకి తీసుకుని డీఆర్ఐ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.




# బుచ్చిరెడ్డి కి నివాళులర్పించిన బిఆర్ఎస్ శ్రేణులు

సెప్టెంబర్20మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన జిల్లాల రోహిత్ రెడ్డి,తండ్రి కి.శేలు జిల్లాల బుచ్చిరెడ్డి రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన,మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి,భాషబోయిన ఉప్పలయ్య,యాస ఇంద్రా రెడ్డి,కోరే బిక్షపతి,లగ్గాని రమేష్,మాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ,ఏనుగు అంజి రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు పల్సం శ్రీరాములు, కొడిమల యాదగిరి,సప్పిడి పురుషోత్తం రెడ్డి,సత్తయ్య, దయాకర్,బద్దం మధుసూదన్ రెడ్డి,శాంతన్ రాజు,సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు,

# పలు హాస్టల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి



సెప్టెంబర్20మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో పలు హాస్టల్లను సందర్శించి విద్యార్థిని విద్యార్థుల సమస్యలు తెలుసుకున్న,భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ హాస్టల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలన్నారు,ప్రధానంగా హాస్టల్లో లోపలికి ఎవరు రాకుండా రక్షణగా ఉండేందుకు ప్రహరీ గోడకు గేటు నిర్మాణం చేపట్టాలన్నారు, అదేవిధంగా హాస్టల్లో వాన వస్తే రాత్రంతా పిల్లలు నిద్రపోకుండా హాస్టల్ అంతా కురుస్తా ఉంటే గిన్నెలు పెట్టి కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు,పేద పిల్లల హాస్టల్లో చదువుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశతో పేద తల్లిదండ్రులు హాస్టల్లో చేరుస్తే ప్రభుత్వం విద్యారంగం పట్ల పేద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నది,తక్షణమే ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి ఈ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి పేరుకే ఆర్భాటంగా పాఠశాలల గురుకులాల సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి వైపు ప్రభుత్వం నడుస్తావున్నది,మది ప్రజా ప్రభుత్వం అని పేరుకే చెప్తా ఉన్న పరిస్థితి ఉన్నది ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని కేటాయించి ఈ విద్యా వ్యవస్థను కింది నుండి పై ఉన్నత విద్య వరకు రివ్యూ నిర్వహించి,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలన్నారు,ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే ఆత్మకుర్ ఎం బీసీ హాస్టల్ ను సందర్శించి అక్కడ విద్యార్థుల సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరించాలన్నారు, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని అన్ని గురుకులాలకు సంక్షేమ వసతి గృహాలకు మార్చి నెల నుండి ఇప్పటివరకు ఒక్క రూపాయి కాస్మోటిక్ బిల్లులు విడుదల కాలేదు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేయడం జరిగింది,ఈ సమస్యలన్నీ పరిష్కారం చేయకపోతే ఎస్ఎఫ్ఐగా భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జ్యోతిబాస్, రాజు,నవ్య,కవిత తదితరులు పాల్గొన్నారు,



## ఎంబిబిఎస్ లో సీట్ సాధించిన

# సంజయ్ కి సన్మానం

సెప్టెంబర్20మన సాక్షి గొంతుకరవీంద్రభారతిలో మంబాపూర్ గ్రామానికి చెందిన ఆనందం శ్యామల దంపతులకు మూడవ కుమారుడు సంజయ్ చిన్నప్పటినుంచిచదువులోమంచిజ్ఞానంకలిగిచదువుకుంటాడు,అదేవిధంగా తన కోరిక డాక్టర్ కావాలి అని రాత్రనకా పగలనకా రెయిన్ పగలు కష్టపడి చదువుకొని,ఎంబీబీఎస్ మహాబూబ్ నగర్ లో మెడికల్ కాలేజీలో సీట్ సాధించాడు,పిఎల్ పౌండేషన్ డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య,హెల్పింగ్ ఆర్ట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తోటే విజయకుమార్,ఉమ్మడి నలగొండ జిల్లా బ్యూరో మచ్చ రమేష్,దర్బార్ సుభాష్ ఎంబిబిఎస్ సీట్ సంపాదించుకున్న సంజయ్.ని సన్మానించారు.తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఫోన్ ద్వారా సంజయ్ కి అభినందనలు తెలిపారు.నీకు మంచి భవిష్యత్తు ఉంది రాబోయే కాలంలో ఇంకను పై చదువులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయి వరకు ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో సంజయ్ తల్లి తండ్రి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెన్షన్స్ పెంచాలని గ్రామ

# పంచాయితీల ముట్టడి

సెప్టెంబర్20మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల పరిధిలో పలు గ్రామాలలో వికలాంగులకు,6000/-వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు,గీత కార్మికులకు,నేత కార్మికులకు 4000/- పెన్షన్ పెంచాలి అన్ని డిమాండ్ చేస్తూ, కొత్త వారికి పెన్షన్లు వెంటనే మంజూరీ చేయాలని డిమాండ్ చేస్తూ, ఆత్మకూర్ మొరిపిరాల,సింగారం,పల్లెర్ల, ఖప్రాయపల్లి,టి రేపాక గ్రామాలతో పాటు మండలం లో ని గ్రామ పంచాయతీ కార్యాలాయల ముందు పెన్షన్ దారులతో ముట్టడి నిరసన చేయడం జరిగింది, అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ లలో లో పెన్షన్ దారుల డిమాండ్స్ తో వినతిపత్రం ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమం లోఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,మండల కన్వీనర్ మందుల లింగ స్వామి మాదిగ,విహెచ్పిఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్, విహెచ్ పిఎస్ నాయకులు మండల నాయకులు యాస వెంకట్ రెడ్డి,ముప్పిడి స్వామి,జామ సుధాకర్,రాగీరు లింగయ్య గౌడ్,కొల్లా స్వామి రెడ్డి,పుట్టల యాదగిరి,బత్తుల స్వామి యాదవ్,సామ నర్సింహ్మా రెడ్డి, వంగరి బుచ్చి రాములు పద్మశాలి,మందుల లక్ష్మయ్య,గట్టు యాదగిరి,పబ్బతి అండమ్మ,ముత్యం పరదేశీ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

## ఎంపీఓ శ్రీనివాస్ అకాలమరణం బాధాకరం



షాద్‌నగర్, సెప్టెంబర్ 20 (మన సాక్షి గొంతుక) :ఎంపీఓ దీపాల శ్రీనివాస్ అకాల మరణం పట్ల ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఆయన గాంధీనగర్ కాలనీలోని వారి నివాసానికి వెళ్లి శ్రీనివాస్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.అదేవిధంగా మొగిలిగిద్ద మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి మహేష్ తల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించగా, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అక్కడికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సాంత్వన తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ యుగేందర్, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కేశంపేట మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, పోమాల్‌పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్, మొగిలిగిద్ద యువనాయకులు అన్వారీ రాజు, గుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయం కోసం బాధితుల పక్షాన నిలబడాలి

షాద్‌నగర్, సెప్టెంబర్ 20 (మన సాక్షి గొంతుక) :బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేకూర్చేలా కృషి చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం ఆయన ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నూతనంగా ఎంపికైన సబియా సుల్తానా (ఫోక్సో కోర్టు), చంద్రశేఖర్ రెడ్డి (16వ అదనపు సెషన్స్ కోర్టు)తో పాటు పలువురు సీనియర్ న్యాయవాదులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ కూడా సబియా సుల్తానా, చంద్రశేఖర్ రెడ్డిలను సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. స్థానిక న్యాయవాదులు రఘునాథ్ శర్మ, మంగు మోహన్‌రావు, ఇప్పలపల్లి ప్రభాకర్ గౌడ్‌లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ "న్యాయం ఎంతో విలువైనది. బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం దక్కేవరకు న్యాయవాదులు పోరాడాలి. ప్రజలకు నాణ్యమైన న్యాయ సేవలు అందించే అవకాశాన్ని ప్రభుత్వం కొత్తగా ఎంపికైన పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ఇవ్వడం సంతోషకరం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, అగనూరు బస్వం, మహ్మద్ ఇబ్రహీం, ఆలియా సుల్తానా, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంచేంతవరకు రేవంత్ రెడ్డి సర్కార్‌ను

# వదలం : ఎమ్మార్పీఎస్



ఫరూఖ్‌నగర్, సెప్టెంబర్ 20 (మన సాక్షి గొంతుక) :గత 22 నెలలుగా పెన్షన్ల పెంపు కోసం ఎదురు చూస్తున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి పరిపాలించే నైతిక అర్హత లేదని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ తీవ్రంగా విమర్శించారు.శనివారం ఫరూఖ్‌నగర్ మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాలను ముట్టడి చేస్తూ పెన్షన్లు పెంచాలని పెన్షన్‌దారులు మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సెక్రటరీలకు వినతిపత్రాలు అందజేశారుఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే అక్టోబర్ రెండో వారంలో లక్షలాదిమందితో చలో హైదరాబాద్ మహాగర్జన నిర్వహిస్తాం. పోరాటాల ద్వారానే పెన్షన్లు సాధిస్తాం" అని హెచ్చరించారు.ఈ మహాధర్నాకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగభూషణం మాదిగ అధ్యక్షత వహించారు. పిహెచ్పిఎస్ నాయకులు శివ రజక, ఇట్యాల యాదగిరి మాదిగ, బూర్గుల సాయిలు మాదిగ, విహెచ్పిఎస్ అంజి, సిహెచ్పిఎస్ సువర్ణ, దూసకంటి రామచంద్రయ్య, మంగలి జంగయ్య, బొంబాయి మల్లయ్య, దయ్యాల పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారుల సమస్యలపై ఎమ్మెల్యే

# ప్రకాష్ గౌడ్ పర్యటన



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 20 (మన సాక్షి గొంతుక) :అరాంఘర్ చౌరస్తాలో వ్యాపారుల విజ్ఞప్తి మేరకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం పరిశీలన చేశారు. స్థానిక వ్యాపారులు అనేక సంవత్సరాలుగా వ్యాపారం నిర్వహిస్తున్నప్పటికీ, ఇటీవల కాలంలో ట్రాఫిక్ పోలీసుల చర్యల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానిక అధికారులకు, ట్రాఫిక్ పోలీసులకు "చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయొద్దు" అని స్పష్టంగా సూచించారు. అలాగే వ్యాపారులకు కూడా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించమని, ఫుట్‌పాత్ ఆక్రమం కాకుండా వెనుకవైపు వ్యాపారాలు నిర్వహించాలని సూచించారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, "పోలీసుల సూచనలు పాటించండి, మీకు ఇబ్బందులు కలిగే విధంగా పనులు చేయొద్దు" అని స్థానిక వ్యాపారులకు హితవచనం చెప్పారు.




## సాయి జీనియస్ హై స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 20: కోరుట్ల పట్టణం లోని సాయి జీనియస్ హై స్కూల్ లో ఎల్లో డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు మరియు ఉపాధ్యాయులు అందరూ ఎల్లో కలర్ డ్రెస్ ధరించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి చౌకీ రమేష్ మాట్లాడుతూ పసుపు రంగు జీవనంలో సంతోషం, సానుకూల దృక్పథాన్ని కలిగిస్తుందని, విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి దోహదం చేస్తుందని, ఎల్లో రంగులో ఉండే పండ్లు, అరటి పప్పాయ మామిడి మోసంబి జామ మొక్కజొన్న లో లభించే విటమిన్ ఏ బి మరియు సి గురించి విద్యార్థులకు తెలియజేశారు కావున ప్రతి దినము ఏదైనా ఒక పండును తింటే ఆరోగ్యంగా ఉండ గలమని పిల్లలకు తెలియజేశారు. అంతే కాకుండా పసుపు రంగులో ఉండే పసుపును శుభకార్యములకు ఉపయోగిస్తారని, మన పూర్వీకులు ఎవరైనా గాయ పడ్డప్పుడు పసుపును పెట్టి కట్టు కట్టే వారని పసుపు ఆంటీబటిక్ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు కూడా ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 20 మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో స్థానిక శ్రీ కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థినిలు ఉపాధ్యాయులు, తెలంగాణలో అన్ని పండుగల్లో బతుకమ్మ పండుగ చాలా ప్రాముఖ్యమైనటువంటిది ముందస్తుగా ఆ పండుగను విద్యార్థిని ,ఉపాధ్యాయులు పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా విద్యార్థినీలు సాంప్రదాయ దుస్తులు ధరించి అనేక మైనటువంటి వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించడం జరిగింది .మన తెలంగాణ సాంస్కృతిలో భాగంగా బతుకమ్మ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఈ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది . సాంప్రదాయ బతుకమ్మ చరిత్రను తెలియజేసేటటువంటి సాంప్రదాయ పాటలతో ఆడుతూ బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం జరిగింది. ఇట్టి బతుకమ్మ వేడుకల్లో ప్రిన్సిపాల్ రామకృష్ణన్, పాఠశాల డైరెక్టర్స్ పి నాగరాజు, డి రేణుక లింగమూర్తి మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## ఘనంగా బతుకమ్మ సంబరాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రంలోని లిటిల్ ఛాంపియన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయినులు,విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో నృత్యాలు చేస్తూ బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ అని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల నిలయమని అన్నారు. పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం, బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియపరచడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న,కడారి స్వామి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బండారు ఉపేందర్,నవీన్,నరేష్ పిల్లి పరిమళ,చంద్రకళ,రమాదేవి, సుబ్బి,దివ్య,అఖిల,హసీనా, సోనాలి,జ్యోతి,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృతి సంప్రదాయాలకు పత్రికగా బతుకమ్మ వేడుకలు

మన సాక్షి గొంతుక. షాద్ నగర్సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఇండియన్ హైట్స్ పాఠశాలలో ఘనంగా జరిపారు. చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయిని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.రంగురంగుల దుస్తులు ధరించిన విద్యార్థులు పూలతో అలంకరించిన బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. విద్యార్థినులు సాంప్రదాయ పాటలను ఆలపిస్తూ బతుకమ్మ చుట్టూ తిరిగారు. పూల పరిమళాలతో నిండిన ఆవరణలో ఆనందోత్సాహాలు ఉరకలెత్తాయి.చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయిని మాట్లాడుతూ...పాఠశాల అనేది కేవలం పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా, మన సంప్రదాయాలు, ఆచారాలు, సాంస్కృతిక విలువలను పిల్లల్లో నాటే ప్రేరణ స్థలంగా ఉండాలి.విద్యతో పాటు సంస్కృతిని కూడా పిల్లలకు పరిచయం చేయడం ద్వారా వారిలో సమాజంపై అవగాహన పెంపొందుతుందన్నారు.పల్లెల గుండెల్లో పుట్టిన బతుకమ్మ పండుగను పట్టణంలోనూ, పాఠశాలలోనూ ఘనంగా జరపడం ద్వారా విద్యార్థులు సంస్కృతికి అద్దం పట్టారని తల్లిదండ్రులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ మహేష్, విశ్వేశ్వర, జగదీశ్వర్ పాఠశాల ఉపాధ్యాయులు బృందం తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నేరాల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పాటించవలసిన పద్దతుల గురించి తరచుగా ఇబ్రహీంపట్నం పోలీస్ బృందం ప్రజలతో విద్యార్థులతో మమేకమై అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలో సైబర్ నేరాల పట్ల విద్యార్థుల్లో మరింత అవగాహన కల్పించడానికి ఇబ్రహీంపట్నం పోలీస్ వారి సౌజన్యంతో శనివారం నాగురునానక్ ఇంజినీరింగ్ కాలేజీలో సదస్సు ఏర్పాటు చేసి, ప్రికాస్ ప్రైవేట్ లిమిటెడ్ అదినేత, ప్రఖ్యాత గాంచిన ఇంటర్ ప్రీమినిర్ ప్రమీల్ అర్జున్ తో విధ్యార్థులకు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం సీఐ ఎం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరానికి గురైన వెంటనే డయల్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 యొక్క ప్రాముఖ్యత ఆవశ్యకత గురించి, అలాగే ఇంస్టాగ్రామ్, పేస్ బుక్ లో కొత్త వ్యక్తులు పరిచయం అయినపుడు జాగ్రత్తగా ఉండాలని, కేవైసీ గురించి, బ్యాంకు డీటెయిల్స్ ఎవరైనా అడిగిన చెప్పకూడదని విధ్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గురునానక్ విద్య సంస్థ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండల విద్యార్థికి ఎంబిబిఎస్ సీటు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామానికి చెందిన అందుగుల కుమారస్వామి కి వైద్య విద్యలో అవకాశం లభించింది. 2025-26 విద్యాసంవత్సరానికి నిర్వహించిన నీట్ పరీక్షలో 412 మార్కులు సాధించిన ఆయనకు నాగర్కర్నూల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్(బ్యాచిలర్ ఆఫ్ మెడిసిన్ అండ్ బ్యాచిలర్ ఆఫ్ సర్జరీ) సీటు కేటాయిస్తూ కళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, వరంగల్ ప్రొవిజనల్ అలాట్మెంట్ ఆర్డర్ జారీ చేసింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గ్రామస్థులు, బంధువులు మిత్రులు కుమారస్వామికి అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మంచి వైద్యుడిగా నిలవాలని ఆకాంక్షించారు



## గౌతమ్ హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రంలోని గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినులు,విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో నృత్యాలు చేస్తూ బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంజీవ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తెలియపరిచే బతుకమ్మ సంబరాలను ముందస్తుగా పాఠశాలలో జరుపుకోవడం, బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు తెలియపరచడం సంతోష దాయకంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నింబారి రమేష్ రెడ్డి,కరస్పాండెంట్ శిరీషా రెడ్డి, ప్రిన్సిపాల్ సంజీవ,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, నాగరాజు,పవన్,లోకేష్, సిసింద్రీ,రేణుక,యమున,నీలిమ,గాయత్రి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

సెప్టెంబర్20మన సాక్షి గొంతుకఆత్మకూర్(యం)డా:సర్వేపల్లి రాధాకృష్ణ జన్మ దినం పురస్కరించుకొని నేడు మండలం లోని 12 మంది మండల ఉత్తమ ఉపాద్యాయు లకు మండల పరిషత్ కార్యాలయము ఆత్మకూర్ నందు సన్మానం చేయడం జరిగినది,ఈ సందర్భంగా మండల తహసీల్దార్ వి లావణ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నత మైనదని తాము ఈ స్థాయి లో ఉండడానికి గురువు లె కారణమని తెలిపారు,ఈ సందర్భంగా మండల విద్యాధికారి కె మహాదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తల్లిదండ్రుల తరువాత మొదటి గురువు ఉపాద్యాయుడే అని తమ దగ్గర విద్యను అభ్యసించిన ప్రతి విద్యార్థి జీవితం లో ఉన్నత స్థాయి కి స్థిరపడి నప్పుడు మొదటగా సంతోషించే వ్యక్తి ఉపాధ్యాయుడేనని తెలిపారు,ఈ కార్యక్రమం లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రావు,వెంకట్రామిరెడ్డి యం పిఓపద్మావతి,సూపర్ఇండెంట్ లోకేశ్వర్ రెడ్డి,మండలం లోని ఉపాధ్యాయ సంఘ ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు,

## బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతిక




మేడిపల్లి/మన సాక్షి గొంతుక బోడుప్పల్లోని శ్రీ చైతన్య స్కూల్లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో అలరారుతూ తంగేడు పూలతో అందమైన బతుకమ్మలను సిద్ధం చేశారు. పాటలు పాడుతూ, నృత్యాలతో ఆడిపాడుతూ పూల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సమ శోభా రాణి, డైరెక్టర్ సమ సాయి అభిషేక్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. వారు ఇ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాల ప్రతీక. ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యత, ఆనందం, సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రాధాన్యతను వివరించి, సాంప్రదాయాలను కాపాడుకోవడం యొక్క అవసరాన్ని తెలియజేశారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో పండుగ వాతావరణం మరింత అంగరంగ వైభవంగా మారింది.



# ఎస్డిఎఫ్ ఫండ్స్ ను వెంటనే మంజూరు చేయాలి

(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35వ డివిజన్లో బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజ్ అవుట్లెట్ సమస్య తన దృష్టికి రావడంతో, ఆ ప్రాంతంలో ప్రత్యక్షంగా పరిశీలించారు. డ్రైనేజ్ నీరు మరియు అధిక వర్షపాతం సమయంలో బడంగ్పేట్, బాలాపూర్ పై ప్రాంతాల నుండి విపరీతంగా వర్షపు నీరు చేరి డ్రైనేజ్ వ్యవస్థ పొంగిపొర్లుతోందని అతి ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులు అవస్థలు ఎదుర్కొంటున్నారని స్థానికులు వివరించారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, ఎస్ఎన్డిపి నాలా అధికారులతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కొరకై మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో మంజూరైన ఎస్డిఎఫ్ ఫండ్స్ తక్షణమే మంజూరు చేయాలని రేవంత్ సర్కార్ కు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కమిషనర్, డీఈ సహా ఇతర అధికారులు, స్థానిక మాజీ కార్పొరేటర్ సౌందర్య విజయ్, అర్కల కామేష్ రెడ్డి, శీను నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, మదారి రమేష్ మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పల్లె జంగయ్య గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



26,27 తేదీలలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# టోర్నమెంట్ నిర్వహణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని మంగళపల్లిలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 26,27 తేదిలలో డ్రగ్స్ ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించి, వాటిని నివారించాలని బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల క్రీడాకారులు సమయపాలన పాటించి, టోర్నమెంట్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు



గర్శకుర్తి గ్రామ చెరువు కబ్జా,అక్రమ నీటి వినియోగం పై

# చర్యకు ఎమ్మెల్యే సత్యం హామీ

మన సాక్షి గొంతుక న్యూస్/గంగాధర:గంగాధర మండలం గర్శకుర్తి గ్రామ చెరువు కబ్జా,అక్రమ నీటి వినియోగం గురించి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అద్వర్యంలో మత్స్యకార కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కలిసి వినతి పత్రం ఇచ్చారు.దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి,మీకు అండగా వుండి సమస్యను పరిష్కారం చేస్తానని హామి ఇచ్చినట్లు మత్స్య పారిశ్రామిక సహకార సంఘ నాయకులు తెలిపారు.వారు మాట్లాడుతూ గర్శకుర్తి గ్రామ ఊర చెరువును మొత్తం సర్వే నిర్వహించాలని గంగాధర తహసిల్దార్ కు శాసన సభ్యులు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గ్రామ అధ్యక్షుడు కోలకాని సంజీవ్ కుమార్,కోలకాని ఆనంద్,కోలకాని భూమయ్య,కోలకాని కనకయ్య మత్స్యకారులు పాల్గొన్నారు.



సెయింట్ మేరీస్ పాఠశాలలో

# బతుకమ్మ సంబరాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:స్థానిక నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాలలో మందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి పాల్గొని పిల్లల్లో మంచి ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక తరగతి నుండి ఒక్కొక్క బతుకమ్మను తయారు చేసి, పాఠశాల ప్రాంగణాన్ని రంగు రంగుల బతుకమ్మలతో వికసించేలా చేయడం జరిగింది. విద్యార్థులంతా బతుకమ్మ పాటలకు నాట్యం చేశారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.





# స్ప్రింగ్ వాలీ గ్లోబల్ స్కూల్ లో బతుకమ్మ సంబురాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:బాలాజీనగర్లోని స్ప్రింగ్ వాలీ గ్లోబల్ స్కూల్ లో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంబరాల్లో విద్యార్థులు,ఉపాధ్యాయు తల్లిదండ్రులు మరియు బాలాజీనగర్ కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డైరెక్టర్ రావుల ఉపేందర్ బాబు మరియు నలసాని తిరుపతి రెడ్డి బతుకమ్మలను ఒక అద్భుతమైన ఊరేగింపుగా పాఠశాల మైదానానికి తీసుకువచ్చారు. ఈ ఊరేగింపులో విద్యార్థులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మైదానంలో, మహిళలు బతుకమ్మల చుట్టూ గొప్ప ఉత్సాహంతో, ఆనందంగా నృత్యం చేశారు. ఈ వేడుకలు పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నింపాయి.



పెన్షన్లు పెంచే వరకు పోరాటాన్ని

# ఆపే ప్రసక్తే లేదు

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:పెన్షన్లు పెంచాలని, ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని పెండింగ్ లో ఉన్న పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి గ్రామ పంచాయతీల ముట్టడి కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నంది వనపర్తి, మాల్ గ్రామపంచాయతీలను ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్లు పెరిగాయి అంటే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం వల్లనే పెన్షన్లు పెరిగాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య,విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ సలీం, ఎంఎస్ఎఫ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇన్చార్జి కందికంటి జగన్ మాదిగ, వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు కంబాలపల్లి సాయిలు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మంద లింగం, ఎమ్మార్పీఎస్ నంది వనపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మూలి వెంకటయ్య, నంది వనపర్తి విహెచ్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండాపురం బాలరాజ్, విహెచ్పిఎస్ మాల్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లవెల్లి పోచయ్య తదితరులు పాల్గొన్నారు




నేడు ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో

# బతుకమ్మ సంబరాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:నేడు ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం జనగామ ఆధ్వర్యంలో సిద్దిపేట్ రోడ్డులోని స్థానిక గాయత్రి గార్డెన్స్ నందు బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షురాలు డా.మాదంశెట్టి వరూధిని తెలిపారు.తెలుగింటి ఆడపడుచులకి ఆత్మ గౌరవ ప్రతీక– బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 22 వ తేది సోమవారం సాయంత్రం 4:30 ని.లకు మహిళలకు ఎంతో ఇష్టమైన బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.మహిళలందరూ బతుకమ్మ సంబరాల్లో పాల్గొని విజయవంతం చేయాలని,వేడుకల్లో పాల్గొన్న వారికి 3 వెండి బతుకమ్మలతో పాటు 9 చీరలు,నవ దుర్గలకి కన్సోలేషన్ బహుమహుతులు అందిస్తామని తెలిపారు.అలాగే బతుకమ్మ పాటలు సాంప్రదాయంగా పాడిన వారికి కూడా బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.బతుకమ్మ సంబరాల్లో పాల్గొనే మహిళలందరూ 9346459601,9949295789,9908821288 నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోగలరని నిర్వాహకులు తెలిపారు.ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి అనూజ,కోశాధికారి తమ్మి స్రవంతి,ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు డా.గంగి శెట్టి ప్రమోద్ కుమార్,ప్రధాన కార్యదర్శిగన్ను నరసింహులు,కోశాధికారిబెజుగాం బిక్షపతి పాల్గొన్నారు.



మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్వో

# ఆఫీస్ ముందు ధర్నా

మనస్సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు తిరుమలగిరి మండలం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత అయినటువంటి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చలో ఎం ఆర్ ఓ ఆఫీస్ పిలుపులో భాగంగా నల్గొండ జిల్లా హాలియా మండలం మున్సిపాలిటీ పరిధిలో తాసిల్దార్ కార్యాలయం ముందు వి హెచ్ పి ఎస్ మరియు ఎమ్మార్పీఎస్ చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి సి పి హెచ్ పి ఎస్ ఆద్వర్యంలో ధర్నాను నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే వికలాంగులకు రూ 6000 రూపాయలు పెంచాలని అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికుల పెన్షన్లు రూ 4000 పెంచాలని అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ధర్నా అనంతరం తాసిల్దార్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలేని యాదయ్య మాదిగ ఎం ఎస్ పి ఉపాధ్యక్షులు మరియు హాలియ మండల ఇంచార్జ్ ఉపాధ్యక్షులు గార్లపాటి ప్రసాద్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా ప్రచార కార్యదర్శి వి హెచ్ పి ఎస్ పిల్లి బాలకృష్ణ వడిత్య వాలి పేరూరి రమణయ్య కొప్పుల రాజు తక్కెళ్ళపల్లి ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు

# సన్న వడ్లకు బోనస్ బోగస్ ఏనా...



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం పెండింగ్లో ఉన్న సన్నవడ్ల బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ , మండల ప్రధాన కార్యదర్శి ఎండి ఫిరోజ్ డిమాండ్ చేశారు. యాసంగి సీజన్లో జిల్లా వ్యాప్తంగా సన్నవడ్ల కొనుగోలు చేసి ఐదు నెలలు గడిచిన రైతులకు బోనస్ ఇంకా విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. సన్న వడ్ల బోనస్ కూడా బోగస్ అయిందని ఎద్దేవా చేశారు.వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి తీరా సన్నవడ్లకు మాత్రమే ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సన్నవడ్లు అమ్మి ఐదు నెలలు గడుస్తున్నా రైతులకు బోనస్ మాత్రం రావడం లేదు. ఈ డబ్బులు ఎప్పుడూ వేస్తారా అని రైతులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే సన్న వడ్లకు బోనస్ డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులందరినీ తీసుకెళ్లి కలెక్టర్ ఆఫీసును ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బేషారత్ గా రైతులకు క్షమాపణ చెప్పాలి అని తెలియజేశారు. ఈ సందర్భంగా జూకంటి కిష్టయ్య, పరిదే మల్లేష్, జూల నరసింహులు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాల నూతన భవనానికి స్థలాన్ని కేటాయించండి:

ప్రజా గొంతుక.శంషాబాద్: శంషాబాద్ మున్సిపాలిటీలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్త భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని మాజీ కౌన్సిలర్ పిల్లనగ్రోవిల సంజయ్ కుమార్ యాదవ్ శనివారం కోరారు.సంజయ్ కుమార్ యాదవ్ జిల్లా ఇంచార్జీ, ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ను మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు. మున్సిపల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్త భవనం కోసం, సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న స్థలాన్ని కేటాయించాలని అభ్యర్థించారు.మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించి, ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృష్ణ ఆదిత్యతో మాట్లాడి, త్వరలో స్థలాన్ని ఇవ్వాలని ఆదేశించారు. కృష్ణ ఆదిత్య కూడా త్వరలోనే స్థలం అప్పగిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా, శంషాబాద్ మున్సిపల్ ప్రజల తరఫున ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేకల హిమబిందు కూడా పాల్గొన్నారు.

## లేపాక్షి షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని// గోదావరిఖని లక్ష్మీనగర్లో నిర్మితమైన లేపాక్షి షాపింగ్ మాల్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ -స్థానిక ప్రజలకు అత్యుత్తమమైన, ఆధునిక సౌకర్యాలతో కూడిన మాల్ ఏర్పాటు కావడం ఒక శుభపరిణామం అని అన్నారు. ఈ మాల్ ప్రారంభం వల్ల రామగుండం ప్రజలకు సమయ ఆదా, సౌకర్యం లభిస్తుందని పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడం, వాణిజ్య రంగం మరింత అభివృద్ధి చెందడం పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్న వ్యాపారాలు, స్థానిక ఉత్పత్తులకు మాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని, స్థానిక ప్రతిభనుప్రోత్సహించడంలో నిర్వాహకులు ముందుండాలని సూచించారు. మాల్ యాజమాన్యం తమ మద్దతు అందించినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, వ్యాపారవేత్తలు, కాలనీ నివాసులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రామగుండం ప్రజల అవసరాలు తీర్చే విధంగా ఈ మాల్ ఒక కొత్త గుర్తింపు పొందుతుందని, రాబోయే రోజుల్లో రామగుండం వాణిజ్య, అభివృద్ధి రంగంలో ముందంజలో నిలుస్తుందని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు



### యువత సరైన ప్రణాళిక, పట్టుదలతో

## వ్యాపారంలో రాణించాలి

షాద్ నగర్, సెప్టెంబర్ 21(మన సాక్షి గొంతుక)షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డులో నూతనంగా ప్రారంభించిన తిరుమల డిజిటల్ స్టోర్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, యువత వ్యాపార రంగంలో సరైన ప్రణాళిక, పట్టుదల, నిరంతర కృషి ద్వారా సమాజంలో మార్పులను గమనిస్తూ ఆర్థికంగా ఎదగవచ్చని సూచించారు. అలాగే తిరుమల డిజిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మాధురి నందకిషోర్, ఈశ్వర్ రాజు, జూపల్లి కౌశల్య శంకర్, పిల్లి శారద శేఖర్, బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్, పాపి రెడ్డి, బిక్షపతి, పల్లె రఘునాథ్ రెడ్డి, శేరి శ్రీనివాస్ రెడ్డి, జయంత్ రెడ్డి, దినేష్ సాగర్, చందర్ తదితరులు పాల్గొన్నారు.ప్రారంభోత్సవం స్ఫూర్తిదాయకంగా సాగింది.

## నష్టపరిహార చెక్కును అందజేసినా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ పీకే రామయ్య కాలనీకి చెందిన కోగేశ్వర్ సునాని వృత్తిరీత్యా తాపీ మేస్త్రి గత ఆరు నెలల క్రితం ఎన్ టి పి సి టౌన్షిప్ లో పాత బిల్డింగ్ లు కూలగొట్టే సమయంలో ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి కిందపడి అక్కడికక్కడే మరణించిన విషయం తెలిసిందే మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉన్నట్లు తెలిసింది కోగేశ్వర్ సునాని ప్రమాదవశాత్తు మరణించిన వార్తను తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,మరియు. జే ఏ సి .నాయకులు ఎన్టీపీసీ టౌన్షిప్ లోని ధనవంతరీ హాస్పటల్ కు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రమాదం గురించి తెలుసుకొని సంబంధించిన కాంట్రాక్టర్ ను మరియు ఎన్టిపిసి అధికారులను పిలిచి వారి సమక్షంలో బాధిత కుటుంబానికి కాంట్రాక్టర్ నుండి మూడు లక్షల 50 వేల రూపాయలు,దహన సంస్కారం కొరకు 50 వేల రూపాయలు ఇన్సూరెన్స్ నుండి10 లక్షల రూపాయలు మరియు మృతుని కుమారునికి ఉద్యోగం ఇచ్చేలా ఒప్పందం జరిగిందని అందులో భాగంగా శుక్రవారం రోజున సదర్ కాంట్రాక్టర్ ద్వారా 13 లక్షల 50 వేల రూపాయల చెక్ ను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా చెక్ అందజేయడం జరిగిందని మల్లేష్ తెలిపారు అనంతరం డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ 6 నెలల క్రితం మా ఒకటవ డివిజన్ పికె రామయ్య కాలనీకి చెందిన కోగేశ్వర్ సునాని,ప్రమాదవశాత్తు మరణించాడన్న విషయం తెలియడంతో.నేను మరియు నాతో పాటు మా కాంగ్రెస్ పార్టీ నాయకులందరం కలిసి వెళ్లి ప్రమాద స్థలాన్ని పరిశీలించడం జరిగిందని వెంటనే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారికి ప్రమాదం గురించి తెలపడం జరిగిందని వారి సూచన మేరకు మృతి చెందిన బాధిత కుటుంబానికి 13,50,000 రూపాయలు మరియు మృతుని కుమారునికి లొకేషన్ లో ఉద్యోగం ఇవ్వాలని కాంట్రాక్టర్ ను మరియు ఎన్టిపిసి అధికారులను డిమాండ్ చెయ్యడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించి మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు నష్టపరిహారం చెల్లిస్తామని ఆరోజున ఎన్టిపిసి కాంట్రాక్టర్ అసోసియేషన్ మరియు యూనియన్ నాయకులు ఎన్టిపిసి అధికారుల సమక్షంలో ఒప్పందం చేసుకున్నటువంటి నష్టపరిహారం చెక్ ను శుక్రవారం రోజున మృతుని భార్య పరువుల సునాని కి అందజేయడం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగిందని మల్లేష్ తెలిపారు బాధిత కుటుంబానికి నష్టపరిహారంతో పాటు ఉద్యోగం ఇవ్వాలని సంబందించిన కాంట్రాక్టర్ కు మరియు ఎన్టీపీసీ అధికారులపై ఒత్తిడి చేసి మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకుర్ అన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు,.జే ఏ సి .నాయకులకు,కాంట్రాక్టర్ అసోసియేషన్ నాయకులకు,ఎన్టీపీసీ పోలీస్ అధికారులకు,బాధిత కుటుంబం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాచకుర్తి రమేష్, తదితరులు పాల్గొన్నారు

## స్థానికంలో సదరం క్యాంపు ఏర్పాటు

### ఎన్పిఆర్డీ జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు



షాద్ నగర్. మన సాక్షి గొంతుకరంగారెడ్డి జిల్లా: స్థానిక ప్రజల సౌకర్యార్థం దివ్యాంగుల కోసం సదరం క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎన్పిఆర్డీ జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగ రెడ్డి పేర్కొన్నారు.ఈ క్యాంపు అక్టోబర్‌లో ప్రారంభం కానుందని శాసనసభ సభ్యులు వీర్లపల్లి శంకర్ తెలిపారు. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండానే పెన్షన్ పెంపు, ఆర్థిక రుణాలు, ఉప పరికరాలు, విద్య, వైద్యం, ఉచిత బస్సు సౌకర్యం తదితర సేవలు పొందగలరని భుజంగ రెడ్డి చెప్పారు.భుజంగ రెడ్డి, దివ్యాంగులు క్యాంపును సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.



## పువ్వులనే పూజించే ఏకైక పండగ బతుకమ్మ

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 20 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)శనివారం వెల్లటూరు మండలం కుమ్మరిపల్లి లోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల యందు ఎండపల్లి మండలం పాత గూడూరు జెడ్.పి.హెచ్.ఎస్. పాఠశాల బతుకమ్మ సంబరాల్లో భాగంగా ముఖ్యఅతిథిగా శ్రీమతి అడ్లూరి కాంత కుమారి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ పువ్వులనే పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని,మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని,అలాగే ఈ పండుగ యొక్క గొప్పతనాన్ని విశిష్టతను చారిత్రక నేపథ్యాన్ని వివరించడం జరిగింది.అంతేగాక విద్యార్థులు దసరా సెలవులను ఈ బతుకమ్మ పండుగ ద్వారా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అందరూ స్పష్టమైన లక్ష్యం ఏర్పరచుకొని దాన్ని సాధించే దిశగా సాధన చేయాలని సమయాన్ని వృధా చేయకూడదని పేర్కొనారు. అనంతరం విద్యార్థులతో మరియు టీచర్లతో కలిసి బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్, జెడ్.పి.హెచ్.ఎస్.పాఠశాల ప్రిన్సిపల్ రాధా రాణి,ఎంపీడీఓ నరేష్, ఎమ్మార్వో అనిల్ కుమార్,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న పార్టీలో ఎరుపు జెండా



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 20 హైదరాబాద్ బీసీల కోసం ఒక పార్టీ పెట్టాలని ముందుకొచ్చి సిపిఐ పార్టీలోని ఎర్రజెండాను.... కంకి కొడవలి గుర్తు లోని కంకి గుర్తును ఎంచుకున్నందుకు తీన్మార్ మల్లన్న ఎలియాస్ చింత పండు నవీన్ కు అభినందనలు తెలియజేస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అభినందనలు తెలియజేశారు శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.... ఈ రాష్ట్రంలో అనేక మంది అనేక పార్టీలు ఏర్పాటు చేసి సరైన దిశా నిర్దేశం లేకుండా పెట్టిన పార్టీలు మఘ లో పుట్టి పుబ లో మాసిపోయాయి అని ఉదాహరణకు చిరంజీవి లాంటి వాళ్లు విజయశాంతి లాంటి వాళ్లు దేవేందర్ గౌడ్ మరియు ఆలేనరేంద్ర లాంటి వాళ్ళు పెట్టిన పార్టీలు కాలగర్భంలో కలిసిపోయారని..... ఇప్పుడు తీన్మార్ మల్లన్న పై సామాజిక బాధ్యత ఉన్నది అని ఇలాంటి వాళ్లు పార్టీ పెడితే రాష్ట్ర ప్రజలతా తీక్షణగా గమనిస్తున్నారన్నది ఆయన గమనంలో ఉంచుకోవాలని సాంస్కృతిక ఉద్యమం లేకుండా ఆవేశంగా పార్టీ పెడితే అగ్రవర్ణాల ముందు అభాసు పాలయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ మేధావుల అభిప్రాయాలను తీసుకొని ముఖ్యంగా వామపక్ష పార్టీలను పరిగణలోకి తీసుకోవడం వల్ల ఆయన పెట్టిన పార్టీకి మద్దతు లభిస్తుందని ఆయన సూచించారువామపక్ష పార్టీల సహకార ఉన్నంతవరకు ఎన్టీఆర్ రాజకీయాల్లో సింహంలానే బ్రతికాడని ఎప్పుడైతే వామ పక్షాలను దూరం చేసుకున్నాడో.. ఆయన పార్టీ తెలంగాణలో ఉప్పుగల్లుకు కూడా లేకుండా పోయిందని ఆయన గుర్తు చేశారు.